

మొగళ్లూరులో ఘర్షణ

ప్రజాశక్తి -పొదలకూరు :మండలంలోని మొగల్లూరులో వైసిపిలో రెండు వర్గాల మధ్య తలెత్తిన విభే దాలు తారస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం మాజీ సర్పంచ్ పెంచలరెడ్డి అనే వ్యక్తిపై అదే పార్టీలోని మరోవర్గానికి చెందిన గంగాధర్ , జనార్ధన్ రెడ్డి, గంగిరెడ్డి, అనే వ్యక్తులు దాడి చేసినట్లు బాధితుడు తెలిపారు. దాడిలో పెంచలరెడ్డికి తీవ్రగాయాల య్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రుడిని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతున్న వారి నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

సమస్యల పరిష్కారం కోరుతూ

30 నుంచి సిపిఎం సమరభేరి

కందుకూరులో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 30 నుంచి జరిగే సిపిఎం సమరభేరి యాత్రలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఆదివారం సమరభేరి వాల్‌పోస్టర్‌ను సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యతో పాటు ప్రజలకు భారంగా మారిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, అధిక ధరలను తగ్గించాలని కోరుతూ ఈ నెల 30, 31 తేదీల్లో ప్రజల నుంచి సంతకాలు సేకరించనున్నట్లు 1,2 తేదీల్లో సచివాలయాల్లో వినతి పత్రాలు ఇవ్వాలని సిపిఎం నిర్ణయించిందన్నారు. 4న మండల కేంద్రాల్లో ధర్నాలు ఉంటాయన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని ,నిత్యవసర సరుకులను రేషన్ షాపుల ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె అజయ్‌కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె మస్తాన్‌బీ, కందుకూరు సిపిఎం నాయకులు ఎస్‌ఎ గౌస్, డి రామమ్మూర్తి ఎస్.కె మున్వర్ సుల్తానా పద్మ ఎస్ కె మల్లికా పాల్గొన్నారు.

ఉలవపాడు : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, పెంచిన కరెంట్ ఛార్జీల భారాలను తగ్గించాలని, ఉద్యోగాలివ్వాలని, గిరిజనులకు శ్మశాన స్థలాలు ఇవ్వాలని, ఉలవపాడులోని డ్రెయినేజీ కాలువు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 30వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు సమరభేరి యాత్రలు నిర్వహించాలని సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు ఈ యాత్రలో పాల్గొన్న నాయకులకు ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఇవ్వాలని కోరారు. ఆదివారం సిపిఎం ఉలవపాడు మండల కమిటీ సమావేశం ఆ పార్టీ నాయకులు ఎస్.డి. గౌస్ బాషా అధ్యక్షతన వరిగ చేను సంఘంలోని కమ్యూనిటీ హాలులో జరిగింది. సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సర్ ఛార్జీల పేరుతో కరెంట్ చార్జీలను, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారాలను వేసిందని విమర్శించారు. ఉద్యోగాలిస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మణిపూర్ లో జరిగిన మత ఘర్షణలో 170 మంది చనిపోయారని, మహిళలను నగ్నంగా ఊరేగించారన్నారు. దీనిపై అఖిలపక్ష పార్టీల నాయకులు ప్రధానిని ప్రశ్నిస్తే సమాధానం చెప్పటానికి మూడు నిమిషాలు కూడా సమయం కేటాయించలేదని విమర్శించారు. క్రేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతారాహిత్యంగా పాలన చేస్తున్నాయన్నారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలో ఎండగట్టి చైతన్యం చేసేందుకే ఈ సమరభేరి యాత్రలను సిపిఎం చేపట్టిందన్నారు. జయప్రదం చేయాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి జీవీబీ కుమార్ మండలంలో గిరిజనులు దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దష్టి సారించి పరిష్కారం చేయాలని కోరారు. పార్టీ మండల నాయకులు పొట్లూరి రవి, కొమరగిరి వెంకటేశ్వర్లు,ఏలూరి నాగార్జున, ఎస్.డి. జహీర్, కే శేషమ్మ పాల్గొన్నారు

ఉలవపాడులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

'ఉపాధి' బకాయిలను విడుదల చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి-ముత్తుకూరు

ఉపాధి హామీ పథకంలో పేరుకు పోయిన బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు, మంగళ పుల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఉపాధి హామీ చట్టం రక్షణ కోరుతూ బ్రహ్మదేవి గ్రామంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు మూడు నెలలుగా కూలీ బకాయిలు ఉన్నాయని వెంటనే కూలీల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ చట్టం కూలీలపై వ్యవసాయ కార్మికుల పైన పక్షపాత వైఖరి అవలంభిస్తూ బడ్జెట్లో నామమాత్రంగా కేటాయించారని తెలిపారు. కేటాయించిన నిధులు కూలీల బకాయిల చెల్లించడానికి కూడా సరిపోయే పరిస్థితి కాదన్నారు. మరోవైపున ఈ ఉపాధిహామీ పథకం దండగ అనే విధంగా కూలీలు అనుకునేలా తయారు చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఉపాధి హామీ చట్టంలో అనేక వసతులు ఉండేవని రాయడానికి నీళ్లు, మజ్జిగ, ఎండ వేడికి నీడ ఎండాకా లంలో పని చేసిన కాలానికి సమ్మర్ అలవెన్స్ రూపంలో 30శాతం పర్సంటే అదనంగా కూలి ఇచ్చే వాళ్లని కూలీలు ఇప్పుడు అదనంగా రెండు పూటలా పనిచేయాలని కొత్త పద్ధతి తెచ్చారని తెలిపారు. ఈ పద్ధతులు వల్ల ఉపాధి పనికి పోవాలంటే కూలీలు భయపెట్టే విధంగా తయారు చేస్తున్నారన్నారు. ఒకవేళ పనిచేసిన కాలానికి నెలల తరబడి కూలీలు బకాయిలు చెల్లించడం లేదని వెంటనే నిధులు పెంచి కూలీల బకాయిలు చెల్లించాలన్నారు. అనంతరం సిఐటియు నాయకులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ ముత్తుకూరు మండలంలో కృష్ణపట్నం పోర్టు దాని అనుసంధానం అనేక పరిశ్రమలు రావడంతో మండలం మొత్తం కాలుష్యం అయి పోయిందన్నారు. మండలంలోని వ్యవసాయ కార్మికులకు కూడా పరిశ్రమలు రావడంతో వ్యవసాయం తగ్గి పోవడంతో కూలీలకు పనులు లేకుండా పోయినవని పొలాలు కూడా వ్యవసాయానికి పనికిరాకుండా పోయే విధంగా తయారయ్యా యన్నారు. ఈ మండలంలో పేదవాళ్లందరికి మత్స్యకారేతర ప్యాకేజీ కింద రూ.50 వేలు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికీ రూ.25 వేల ప్యాకేజీనే చెల్లించా రన్నారు. మండలంలోని కూలీలకు నెలకు కుటుంబానికి 25 కేజీల బియ్యం రూ.3వేల డబ్బులు ఇచ్చే విధంగా 2018లోనే రెవెన్యూ అధికారులు కలెక్టర్ సమక్షంలో ఒక ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ సదస్సుకు వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాధయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గోగుల శ్రీనివాసులు, వ్యకాసం జిల్లా ఆఫీసు బేరర్స్ పోతుకుంట దేవ కుమారి, ముత్యాల నాగయ్య, కోరికల విజయమ్మ, బెల్లంకొండ నాగమ్మ, జిల్లా కమిటీ సభ్యులు హజరత్‌మ్మ, విజయ్ కుమార్, తాటిపోయిన మస్తానయ్య, రమణమ్మ, నారాయణ, దుంపల ఏడుకొండలు, బిసి భాస్కర్, ఆశాది మల్లమ్మ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోడూరు వెంకట కృష్ణయ్య, మోహనయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళి పుల్లయ్య

ఐదు రోజులకే కుప్పకూలింది..

ప్రజాశక్తి-కందుకూరు :విశాఖపట్నంలో రూ. 40 లక్షలు ఖర్చుపెట్టి నిర్మించిన మోడ్రన్ బస్ షెల్టర్ ను నగరమేయర్ గొలగాని హరి వెంకటకుమారి 5 రోజుల కిందట ప్రారంభిస్తే ఆదివారం కుప్పకూలిపోయిందని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజావేదిక కూల్చడంతో మొదలుపెడితే ఆదివారం విశాఖపట్నం నగరంలో మోడ్రన్ బస్ షెల్టర్ కుప్పకూలి పడిపోయిందని ఎద్దేవా చేశారు. నిర్మాణాలు నాసిరకంగా నిర్మించడం కారణంగానే కూలి పోతున్నా యన్నారు. వైసిపి నాయకులు జోబులు నింపు కోవడం, కాంట్రాక్టర్ల ఉదాసీన, అధికారుల పర్యవేక్షణ లోపిం చడం, కొంత మంది అధికారులు కమిషన్లకు అల వాటు పడటం వల్ల ఇటువంటి సంఘటనలు జరుగు తున్నాయన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 13వ డివిజన్ పరిధిలోని యలమవారిదిన్నె ప్రాంతంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో రాజన్న గుండె భరోసా (ఉచిత గుండె వైద్య శిబిరం) నిర్వహించారు. ఆదివారం నగరంలోని ఎనెల్ వైద్యశాల యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్యశిబిరాన్ని నగర ఎంఎల్ఎ డాక్టర్ పి.అనీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న గుండె భరోసా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్యశిబిరంలో పాల్గొన్న డాక్టర్ నాగేంద్రప్రసాద్ వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం డాక్టర్ నాగేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ తాము ఇప్పటి వరకు నిర్వహించిన వైద్యశిబిరాల్లో మొత్తం 1081 మందికి వైద్య పరీక్షలు, 550 మందికి పైగా ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. నగర నియోజకవర్గ పరిధిలోని అన్నీ డివిజన్లలో ప్రతి వారం గుండె భరోసా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైసిపి నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్



విరాళం అందజేస్తున్న దాతలు

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని అంకమ్మ తల్లి దేవాలయం పున: నిర్మాణ పనులు పూర్తికావచ్చాయి. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సారధ్యంలో వచ్చేనెల 7వ తేదీన అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించడానికి కమిటీ సభ్యులు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేవాలయం పున:నిర్మాణానికి భక్తులు భారీగా విరాళాలు అందజేశారు. ఆదివారం అంకమ్మ గుడి ఆవరణంలో అనుమోలు వెంకట స్వామి భార్య సుశీల రూ 51,116లు, వడ్ల మాధవ రెడ్డి భార్య సుధీరా రూ 10,116 , దొంతి నరేంద్ర భార్య శివ పార్వతి రూ 25,116లు, తుమ్మ పూడి వెంకట సురేష్ బాబు భార్య సురేఖ రూ 25,116లు, ఆముదాలపల్లి మాల్యాద్రి భార్య సునీత రూ 10,116లు, గడ్డు ప్రభాకర్ భార్య వెంకట శిరీష రూ 10,116లు, గణేశం జస్వంత్ భార్య నవీన రూ 25,116లు, ఇ నారాయణ రెడ్డి భార్య పెంచలమ్మ రూ 10,116లు, మటుక రాధాకష్ణమూర్తి భార్య వెంకట సుబ్బమ్మ 5,116లు, మద్దిశెట్టి సులోచన కుమారుడు యశ్వంత్ రూ 1120లను కమిటీ సభ్యులకు సమర్పించారు. నేరెళ్ల చరణ్ బాబు భార్య వెంకటలక్ష్మి రూ 6250లు, మోదడుగు వెంకట రమణయ్య భార్య అరుణ కుమారి రూ 6250లు కమిటీ సభ్యులకు అందజేశారు.

కందుకూరు మండలం విక్కిరాలపేట గ్రామం ఎస్‌సి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం గుడికి విరాళం టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ అందజేశారు. ఈ మేరకు ఆదివారం 50, 000 అందజేశారు.



విరాళం అందజేస్తున్న ఇంటూరి రాజేష్



మదర్ థెరిస్సా జయంతి

ప్రజాశక్తి-నెల్లూరు :మదర్ థెరిస్సా 123వ జయంతి సందర్భంగా దగదర్తి మండలం నారాయణ పురం (తురిమర్ల) లోని ఎమ్ పి పి స్కూలు నందు విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డాక్టర్ ఎన్.ఏడుకొండలు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం మదర్ థెరిస్సా. మదర్ థెరిస్సా అందరికీ ఆదర్శమని ఆమె సేవల్ని కొనియాడారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు, తిక్కన రచయితల సంఘం కార్యదర్శి చీదరాల చెన్నయ్య మాట్లాడుతూ మధర్ థెరిస్సా ప్రపంచం లోనే విశ్వమాతగా పేరుగాంచిందని, ఆమె సేవలు మనందరికీ శిరీధార్యమని శ్లాగించారు. అనంతరం డాక్టర్ ఏడుకొండలు పాఠశాలలో అమలయ్యే ఎమ్.డి.ఎమ్. పథకంలో అమలవుతున్న భోజనాలను పరిశీలించారు. మధర్ థెరిస్సా వేషధారణ చిన్నారులకు నగదు బహుమతి అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.కల్పన, ఎస్.కె.అబ్దుల్ సలాం, బి.పద్మజ, షేక్ ఖాజా మొహిద్దీన్, కె. అనన్య సుష్మ, ఎ.శారదా పాల్గొన్నారు.

17వ డివిజన్‌లో 'మహాశక్తి'

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్, వడ్డిపాళెం లో ఆదివారం మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చి నారాచంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి క్రింద ప్రతి నెల రూ.1500లు వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకు ఏడాదికి రూ. 15 వేలు ఆర్థిక సహాయంగా అందజేస్తామన్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకంలో ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా రూరల్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నానని, ప్రజలు తనను ఆదరించి ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఊటుకూరు దత్తాత్రేయ, గుంజి శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి, పంట్రంగి అజయ్, ఉప్పు వెంకటేశ్వర్లు, కైలాసం సునీల్, బట్టా గిరిధర్, జితేంద్ర, నెల్లూరు బుజ్జమ్మ, పద్మజ, నాగరాజు, వల్లెపు బాబు, సుమన్, వెంకట రమణ, రాపూరు ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

నెల్లూరు:రూరల్ నియోజకవర్గ పరిధిలోని చాణిక్యపురి ప్రాంతంలో షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి కండువా కప్పుకున్నారు. టిడిపిలో నూతన చేరికల కార్యక్రమానికి రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ముందుగా మెయిన్ రోడ్ నుంచి చాణిక్యపురి వరకు ముందుగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మస్తాన్ ఆధ్వర్యంలో సుమారు వందమంది నూతనంగా టిడిపి కండువా కప్పుకున్నారు.ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పరిపాలనలో నిత్యావసరాలు నింగినంటు తున్నాయన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 18 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1500 వారి అకౌంట్లో జమవుతుందని తెలిపారు. మహిళలందరికి ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. టిడిపికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక టిడిపి నేతలు మన్నేపల్లి రఘు, ఏఎంసీ చైర్మన్ కూకటి హరిబాబు, యానాదయ్య, ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మమతారెడ్డి, జన్ని రమణయ్య, సాబీర్ ఖాన్, ఖాదర్ బాషా, ఉన్నారు.

ఘనంగా బి.వి.రమణ షష్టిపూర్తి వేడుకలు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు

ఉపాధ్యాయుడు బి.వి.రమణ పుట్టుకతోనే సేవాభావం అలవర్చుకున్నారని ఎంఎల్ శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో శ్రీరామగిరి భ్రమరాంబ సుబ్బారావు కళ్యాణమండపంలో ఆదివారం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రాణ, యోగ, ధ్యాన శిక్షణ గురువు, అమ్మ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు బి.వి.రమణ, సులోచన దంపతుల షష్టిపూర్తి మహోత్సవం వైభవంగా జరిగింది. బి వి రమణ దంపతులను శాసనసభ్యులు మహీధర్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి మాట్లాడుతూ బి వి రమణకు పుట్టుక నుంచే సేవాభావం అల వడిం దన్నారు. ఏ కార్యక్రమం లోనైనా తన వంతు సాయం అందిస్తూ వస్తున్నారన్నారు. భర్తకు తగిన భార్యగా సేవ చేయడంలో ఆమె ఎప్పుడూ బివి రమణకు సహకరిస్తూ ఉంటారన్నారు. పుట్టేటప్పుడు ఎవరూ తీసుకొని రారు, పోయేటప్పుడు ఎవరూ తీసుకుని పోరు అనే సామెతను ప్రతి ఒక్కరూ గుర్తించుకుని తనకు ఉన్న దానిలోనే తోటి వారికి సాయం చేస్తూ ఉండాలన్నాఉ. అలాంటి సేవా భావం కలిగిన వ్యక్తి బి వి రమణ అని కొనియాడారు. బి వి రమణ దంపతులు మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఎంఎల్ఎ ఆకాంక్షించారు. రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ బి వి రమణ లాంటి సేవా భావం కలిగిన వ్యక్తి నాయి బ్రాహ్మణులలో ఉండటం అదృష్టమన్నారు.తన షష్టిపూర్తి మహోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అమ్మ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజ సేవకులకు సేవ రత్న పురస్కారాలను అందజేశారు. కందుకూరు ఎంఇఒ 2 సుబ్బారెడ్డి, వలేటివారిపాలెం జడ్పిటిసి ఇంటూరి భారతి, జనార్ధనస్వామి ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం ఉన్నారు.



బివి రమణ,సులోచన దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

వెంకట సుబ్బారెడ్డి భౌతికఖాయానికి నివాళి అర్పిస్తున్న మంత్రి కాకాణి

వెంకట సుబ్బారెడ్డికి నివాళి

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు

మండలంలోని కొత్త కోడూరు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు, ఉప సర్పంచ్ కావల్ రెడ్డి రంగారెడ్డి తండ్రి కావల్ రెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఈ నెల 26న మృతిచెందారు. సమాచారం అందుకొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదివారం వెంకట సుబ్బారెడ్డి భౌతికఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వెంకట సుబ్బారెడ్డి మతి పట్ల మంత్రి గోవర్ధన్ రెడ్డి విచారం వెలిబుచ్చారు. కుటుంబ స భ్యులకు తన ప్రగాఢ సాను భూతి తెలిపారు. కార్యక్రమంలో నివాళి అర్పించినవారిలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లూరు జిల్లా విజయ డెయిరీ మాజీ చైర్మన్ చిల్ల కూరు సుధీర్ రెడ్డి, జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షుడు తలమంచి సు రేంద్రబాబు, మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, తోట పల్లిగూడూరు సొసైటీ చైర్పర్సన్ కావల్ రెడ్డి హరిచంద్రా రెడ్డి, మాజీ జెడ్పిటిసి రవీంద్రా రెడ్డి, వైసిపి నాయకులు కోడూరు దిలీప్ కుమార్ రెడ్డి, కావల్ రెడ్డి సురేంద్ర రెడ్డి, నరేంద్ర రెడ్డి, టిడిపి, బిజెపి నాయకులు, చిం తోపు సర్పంచి మల్లికార్జున్, నరుకూరు మాజీ సర్పంచ్ ఆకుల మధు, తిరవళ్లూరు ఈశ్వ రయ్య ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు సూచనలు

ప్రజాశక్తి- గుడ్లూరు : గుడ్లూరు పోలీస్ స్టేషన్ లో మండలంలో ఉన్న ఆటో డ్రైవర్లకు సి సుబ్బారావు ఆది వారం అవగాహన సదస్సు నిర్వహించారు. పరిమితి మించి ప్రయాణికుల్ని ఎక్కించరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ విధిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటో నడిపిన డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలకి ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని మండల సిఐటియు నేతలు కె వెంకయ్య పోలీసులకి విజ్ఞప్తి చేశారు.

నీటి కష్టాలను తీర్చండి : సిపిఎం

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కష్టాలను తీర్చాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ సుమారు ఆరు రోజుల నుండి నీటి సరఫరా కావడం లేదని తెలిపారు. కారణం ఏమిటని అధికారులను అడగగా పైపులైన్లు దెబ్బతిన్నాయని, అందుకని నీటి సరఫరా ఆగిపోయిందని మున్సిపల్ అధికారులు తెలిపారన్నారు. అందుకు ప్రత్యాయం ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని తెలిపారు. తరచుగా పైపులైన్ దెబ్బతిం టుండటంతో నెలకు 20 రోజులు కూడా నీటి సరఫరా కావడం లేదని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ద్వారా నీటి కష్టాలు తప్పుతాయని ప్రజలు సంతోషపడ్డారని కానీ ఆచరణలో ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. నీటి సరఫరా ఇంకా రెండు రోజులు పట్టే పరిస్థితి ఉందని మున్సిపల్ అధికారులు చెపుతున్నారని అందువల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. ప్రజలు ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు పూర్తిగా నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

పసుపులేటి పెంచలయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి, కావలి

ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

బదిలీ పొందిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలంటూ ఎపి టీచర్స్ ఫెడరేషన్ ఆత్మకూరులోని బిఎస్ఆర్ సెంటర్లో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బదిలీ పొందిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి ప్రభుత్వం హడావిడిగా బదిలీలు నిర్వహించి మూడు నెలలు పూర్తవుతున్నప్పటికీ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. కాబట్టి వెంటనే కార్పస్ ఫండ్ నుండి అయినా జీతాలు చెల్లించాలని సిపిఎస్ రద్దు పెద్ద చేసి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. ప్రాథమిక విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న 117 ఉత్తర్వులను నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఆర్.రామసుబ్బారెడ్డి, ఎ.వెంగయ్య, మల్లికార్జున, మండలాల బాధ్యులు ఫణి కుమార్, రమణారెడ్డి, పెంచలయ్య, శివరామిరెడ్డి, వెంకటరెడ్డి, బండారు వెంకటేశ్వర్లు, రాఘవరెడ్డి, సీతారామశాస్త్రి, గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి తదితరులున్నారు.

పట్టుదలతో లక్ష్య సాధన

ప్రజాశక్తి-బిట్రగుంట : పట్టుదలతో ఎటువంటి లక్ష్యమైన సాధించవచ్చని డాక్టర్ కోర్ర చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వారు నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ పరీక్షల్లో వాకర్స్ గౌరవ అధ్యక్షులు ఎకె సుందర్ రాజ్, కుమార్తె డాక్టర్ బ్యూలా మంచి ర్యాంక్ సాధించి మన ప్రాంతం నుండి మొదటిసారి ఎంఎస్, ఒ,బి ,జి, గర్భకోశ వ్యాధుల నిపుణురాలు సీటును శ్రీ వేంకటేశ్వర మెడికల్ కాలేజ్‌లో పొందడం చాలా సంతోషకరమని తెలిపారు. యువత ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకొని ఉన్న ఊరికి పేదవారికి సేవలు అందించాలన్నారు. డాక్టర్ బ్యూలా మాట్లాడుతూ సీటు సాధించేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు రుణపడి ఉంటానన్నారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్, శశికుమార్, జెడ్‌పిహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ ఆమెను శాలువాతో సన్మానించారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు డాక్టర్ ఎ.ఎస్.బ్యూలా ఆధ్వర్యంలో పౌష్టికాహారం ఆదివారం పంపిణీ చేశారు. గుత్తి ప్రభాకర్, బర్నడ్, సత్యనారాయణ చార్యులు, జనార్ధన్, బాబ్జి, బత్తుల రవిచంద్ర, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాళెం అనన్య డయాబెటిక్ జనరల్ క్లీనిక్ సుగుణ డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ కామాక్షయ్య (సుగర్ వ్యాధినిపుణులు) మండల ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.భార్గవి, (గుండె వ్యాధినిపుణులు) పాల్గొని 200 పైగా రోగులకు ఉచిత వైద్యం, అవగాహన అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షుగర్, బిసి, ఈసీజీ, 2డి ఎకో, డిజిటల్ ఎక్సరే వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండె నొప్పి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండల ప్రజలకు తెలియజేశారు. ఆరోగ్య శ్రీ ద్వారా యాంజోగ్రామ్, స్టెంట్‌లు అత్యవసర ఆపరేషన్‌లు వైద్యం అందించబడుతుందన్నారు. అనన్య డయాబెటిక్ అండ్ జనరల్ క్లీనిక్, (24 గంటలు అందుబాటులో) చెన్నూరు రోడ్డు నందు వారంలో రెండు రోజులు ప్రముఖ వైద్య నిపుణులు గుండె వ్యాధినిపుణులు డాక్టర్ కె.భార్గవి అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని బుచ్చి మండల ప్రజలే కాక చుట్టుపక్కల ప్రాంతాల వారు వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు.

ప్రయాణికులతో స్నేహంగా మెలగాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆటో డ్రైవర్లు ఆటోలో ప్రయాణించే ప్రయాణికులతో స్నేహపూర్వకంగా మెలగాలని ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వేణు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ ప్రాంతంలో ఆటో నిర్వాహకులకు పలు సూచనలు తెలియజేశారు. బస్టాండ్ ప్రాంతానికి వచ్చే బస్సులకు పట్టణంలోకి రాకపోకలు సాగించే వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించే విధంగా బస్టాండ్ ప్రాంతంలో ఆటోలను నిలపరాదని సూచించారు. గతంలో నిర్ణయించిన విధంగా ఆటోస్టాండ్‌లో మాత్రమే ఆటోలను నిలుపుదల చేయాలని ఆటో నిర్వాహకులకు సూచనలు చేశారు. అలాగే ఆటో ఎక్కి ప్రయాణించే ప్రయాణికుల పట్ల స్నేహ పూర్వకంగా ఉండాలని బస్టాండ్ ప్రాంతంలో గానీ మరి ఇతర ప్రాంతంలో వచ్చిన నేర సంఘటనను వెంటనే పోలీస్ స్టేషన్ వారికి తెలియపరచాలని సూచించారు.

మాజీ ఎంపి, ఎంఎల్ఎకు సత్కారం

ప్రజాశక్తి-మర్రిపాడు : మాజీ పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన చెవుల శ్రీనివాసులు యాదవ్ నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎంపిక చేసినందుకు వైసిపికి ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. జిల్లా కమిటీలో బిసిలకు ప్రముఖ స్థానం కల్పించినదుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే 2024 ఎన్నికల్లో అందరిని కలుపుకుని సమిష్టి కృషితో పనిచేసి విక్రమ్‌రెడ్డికి భారీ మెజారిటీ తీసుకురావడంలో భాగస్వామి అవుతానన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, అల్లంపాడు సచివాలయ కన్వీనర్ షేక్.మౌలాలి, బూదవాడ సచివాలయ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, నూనె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రచార బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు ఎస్‌కె.షాన్‌వాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఇందుకూరుపేటలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసిన అనంతరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 29వ తేదీ మంగళవారం నెల్లూరులో ప్రచార బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధోరణి అన్యాయంగా ఉందని రానున్న రోజుల్లో ప్రజల మనుగడ కష్టమవుతుందన్నారు. ఇకనైనా ప్రజలు మేల్కొని ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు.

నారా లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడుతున్న నారా లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని ఆదివారం ఎస్ఐ వీరేంద్రబాబుకు కోవూరు నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కైలాసం శ్రీనివాసులు రెడ్డి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతను అల్లర్లకు ఉసిగొలుపుతూ ఎన్ని కేసులు ఉంటే అంత పెద్ద నామినేట్ పదవిని ఇస్తామని చెప్పిన నారా లోకేష్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు. యువతను తప్పుదోవ పట్టిస్తున్న లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ గుణశేఖర్, కో కన్వీనర్ మోమిడి సురేష్, మారుబోయిన సంతోష్, కైలాసం వెంకటసాయి తేజ, రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో భూములు తారుమారు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని భూములను తారుమారు చేసింది తహశీల్దార్లే అని దళిత సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి పేర్కొన్నారు. బోగోలు మండలం అక్కరాజువారి కండ్రిక గ్రామంలో గ్రామస్తులతో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ బోగోలు మండలంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి గంగ తిప్ప, అక్కరాజు వారి కండ్రిక గ్రామం వరకు బినామీ పేర్లతో కబ్జా గురి కావడంలో తహశీల్దార్ పాత్ర ఉందని, కప్పరాల తిప్ప జాతీయ రహదారి ప్రక్కన ఉన్న స్కిల్డ్ డెవలప్మెంట్ సెంటర్ పక్కన ఉన్న రెండు ఎకరాల భూమిని టిడిపి హయాంలో అప్పటి మండల నాయకుడికి తహశీల్దార్ సమయంతో కబ్జాకు గురైందని, పేదలకు పంచాల్సిన లక్షల విలువ చేసే భూములను కబ్జాలకు గురికాకుండా చూడాలన్నారు. అక్కరాజువారికండ్రిక భూములపై అధికార పార్టీ నాయకులు దౌర్జన్యాలు చేస్తున్నారని భూ సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో గుర్రం వెంకటేశ్వర్లు, చేవూరి ప్రసాద్, దళిత గిరిజనులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై దాడులు

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరి, నర్సారెడ్డిపాలెం గ్రామంలో బెల్ట్ షాప్‌ల నిర్వాహకులపై పోలీస్‌లు దాడులు నిర్వహించారు. 33 సీసాలు పట్టుకొని స్వాధీనం చేసుకొని బెల్టు షాప్ నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేశామని ఎస్ఐ సూర్యప్రకాష్ రెడ్డి తెలిపారు.

'స్వచ్ఛ నెల్లూరు' సాకారానికి సహకరించాలి

నెల్లూరు నగర కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-నెల్లూరు

క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రణాళికా బద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ప్రజలు తడి.. పొడి చెత్తను విడివిడిగా అందజేయాలని, అందుకు కార్యాచరణలో భాగంగా ఇంటింటికి డస్ట్‌బిన్స్ (ప్లాస్టిక్ డబ్బాలను) పంపిణీ చేసింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛ నెల్లూరు సాకారానికి ప్రజలందరూ సహకరించాలి. అందుకు కార్పొరేషన్ ఎటువంటి చర్యలు తీసుకుంటుందో నెల్లూరు నగర కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ మాటల్లో...

ప్రశ్న. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కార్పొరేషన్ ఎటువంటి చర్యలు తీసుకుంటుంది. ప్రజలను ఏ తరహాలో చైతన్య పరుస్తున్నారు..?

జవాబు. స్వచ్ఛ నెల్లూరు సకారంలో భాగంగా ప్రతి నిత్యం కార్పొరేషన్ కార్మికులు చేపడుతున్న చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. డోర్ టు డోర్ చెత్త సేకరణలో భాగంగా ప్రజలు తడి.. పొడి చెత్తను విడివిడిగా కార్పొరేషన్ సిబ్బందికి అందజేసేందుకు అనుకూలంగా డస్ట్‌బిన్స్ (ప్లాస్టిక్ డబ్బాలు) అందజేశాం. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డివిజన్లలో అన్ని డ్రెయినేజీ కాలువలను స్లిట్‌ను తొలగించి శుభ్రపరుస్తున్నాం. అదే విధంగా నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఉన్న వ్యాపార సముదాయాల యజమానులు తమ దుకాణాల వద్ద తడి, పొడి చెత్త సేకరణకు డస్ట్‌బిన్స్ ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని సూచించాం. వినియోగదారులను చైతన్య పరిచి దుకాణాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశాం. కార్పొరేషన్ అధికారుల సూచనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న దుకాణ యజమానులకు నోటీసులు అందజేయడంతోపాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించాం. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను కేటాయించేందుకు జాతీయ బృందం సైతం నగరంలో పర్యటిస్తుంది. ఇప్పటికే కేంద్ర స్వచ్ఛ సర్వేక్ష బృందాలు 21,15,16,8 తదితర డివిజన్లలో పర్యటించి పారిశుధ్య నిర్వహణలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు.

ప్రశ్న. నగర, రూరల్ నియోజకవర్గం పరిధిలో దోమలు విజృంభిస్తున్నాయి. ఈ దోమల నివారణకు ఎటువంటి చర్యలు కార్పొరేషన్ ఎటువంటి చర్యలు తీసుకుంటుంది..?

జవాబు. నగర, రూరల్ నియోజక వర్గాల పరిధిలోని డ్రెయినేజీ కాలువల్లో పూడిక తీత కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నాం. డ్రెయినేజీ కాలువల్లో మురుగునీరు నిలువ లేకుండా పారుదలకు చర్యలు తీసుకున్నాం. అదే సమయంలో దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల కాలంలో ఫాగింగ్ వంటి కార్యక్రమాన్ని కార్పొరేటర్ల సూచనలతో, సహకారంతో నిర్వహిస్తున్నాం. డ్రెయినేజీ కాలువల్లో తొలగించిన స్లిట్‌ను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకున్నాం. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో భవన నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రహదారులపై భవన నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్‌ను నిల్వ చేయకుండా చర్యలు తీసుకుంటు న్నాం. రోడ్లను ఆక్రమించిన వారికి నోటీసులు అందజేయడంతో పాటు జరిమానాలు సైతం విధిస్తున్నాం.

ప్రశ్న. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని, లబ్ధిదారులకు బ్యాంకుల నుంచి రుణాలు సకాలంలో మంజూరు కావడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. వీటిని సరిచేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ప్రతి వారం హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నాం. నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన అధనపు కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచనలు చేశాం. జగనన్న కాలనీల్లో అవసరమైన మంచినీటి కొళాయిల కనెక్షన్లు, విద్యుత్తు సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు, మీటర్ల ఏర్పాటుకు సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నాం. వంద శాతం నిర్మాణ పనులు పూర్తయి వాటిని వెంటనే లబ్ధిదారులకు అందజేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు చేశాం. రూఫ్ నిర్మాణం పూర్తయిన గృహాలకు పొదుపు పథకంలో వడ్డీ లేని రుణాలను అందజేసి ఫినిషింగ్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నాం. జగనన్న ఇళ్ల నిర్మాణ సమయంలో లబ్ధిదారులకు అందుబాటులో ఉండేలా బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని సంబంధిత శాఖ అధికారులను కోరాము.

ప్రశ్న. టిడ్కో గృహాల పంపిణీపై కార్పొరేషన్ ఎటువంటి చర్యలు తీసుకుంటుంది..?

జవాబు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని లే అవుట్లలో నిర్మాణం పూర్తియిన టిడ్కో ఇళ్ల పంపిణీకి కార్పొరేషన్ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుంది. ఈ టిడ్కో గృహాలను తీసుకొనేందుకు ముందుకు రాని లబ్ధిదారులకు ఇప్పటికే మూడు సార్లు నోటీసులు అందజేశాం. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు ఏర్పడిన అడ్డంకులను అధిగమించేందుకు లబ్ధిదారులకు కుటుంబం లో మరో సభ్యుడిని జాయింట్‌గా చేర్చి బ్యాంకులు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్నాం. రుణాల మంజూరులో తలెత్తె వివిధ సందేహాలను నివృత్తి చేసి లోన్ అందేందుకు మెప్మా విభాగం పూర్తిగా సహకరించాలని సూచించారు. లోన్ ప్రక్రియ పూర్తయే వరకు లబ్ధిదారులను, బ్యాంకర్లతో అనుసంధానించి రుణాలు మంజూరయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించాము.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజల్లో మార్పు మొదలు

ప్రజాశక్తి-కొండాపురం

ప్రజల్లో మార్పు మొదలైందని కొండాపురం మాజీ జెడ్‌పిటిసి నామా మహేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ప్రజలకు విరక్తి పుట్టిందని ప్రజల్లో మార్పు మొదలైందని తెలిపారు. యువగళం పాదయాత్ర చేస్తున్న లోకేష్ బహిరంగ సభలకు ప్రజలు తరలివస్తున్నారన్నారు. మార్పు జరిగిందనడానికి ఇదే సంకేతమని ఆయన తెలిపారు. నాలుగు సంవత్సరాల మూడు నెలల పాటు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉంటే చేసిన అభివృద్ధి ఏం లేదన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు పెట్టి వేధించారని తెలిపారు. అంతేకాకుండా దళితులు బిసి మైనార్టీ కులాలపై దాడులు పెరిగాయన్నారు. అడిగిన వారిని పోలీస్ స్టేషన్లో పెట్టి తప్పుడు కేసులు నమోదు చేయించారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపికి బుద్ధి చెప్పాలని ఎదురుచూస్తున్నారని తెలిపారు. మండలంలో టిడిపి బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్న ఆయన నారా లోకేష్, చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. పార్టీలో వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో ఎక్కువ సీట్లు వచ్చేందుకు ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అంబటి సురేంద్ర, కిలారి నరేంద్ర, యనమల మండలం నరసింహులు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న సేవాసమితి సభ్యులు

మాముడూరులో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

చేజర్ల మండలంలోని మాముడూరు గ్రామంలో ఆదివారం ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో జేసన్స్ ఇండస్ట్రీస్ తమిళనాడు వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సౌజన్యంతో నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ పారిశ్రామిక అనుమతుల కమిటీ సభ్యులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని పరిశ్రమలు కూడా తమకు వచ్చిన లాభాలలో 0.5శాతం తప్పకుండా గ్రామాలలో పారిశుధ్యం, తాగునీటి వసతి, పాఠశాలలు, వైద్యశాలల్లో వసతులు మొదలైన వాటికి తప్పకుండా వినియోగించే విధంగా ఉత్తర్వులు విడుదల చేసిందని తెలిపారు. దానికి అనుగుణంగా దేశంలోని అన్ని పరిశ్రమలు కూడా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ యాక్టివిటీస్ తప్పకుండా చేయాల్సి ఉంటుందని, వీటిని జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని తెలియజేశారు. అనంతరం వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వాటర్ ప్లాంట్ వల్ల గ్రామంలోని దాదాపు 1500 కుటుంబాలు తాగునీటిని వినియోగించుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా ధరణి సేవా సమితి వారికి, జే సన్స్ ఇండస్ట్రీస్ వారికి మాముడూరు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ధరణి సేవా సమితి మేనేజింగ్ ట్రస్టీ యల్లాల మంజుల, గ్రామ పెద్దలు మూరంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, తిరుమలరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఈశ్వరయ్య, నలగంగల, పెంచలయ్య, గోపాల్ రెడ్డి, చాన్‌బాషా పాల్గొన్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు

ప్రజాశక్తి-జలదంకి

జలదంకి పంచాయతీ పరిధిలోని కమ్మపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన పోలేరమ్మ తల్లి పొంగళ్లకు కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి గ్రామోత్సవ జాతరలో పాల్గొన్నారు. గంటా అశోక్ తదితరుల సమక్షంలో కాకర్ల సురేష్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మన్నెం మధురెడ్డి, గొట్టిపాటి కొండపనాయుడు, పులివర్తి సుధాకర్, గొట్టిపాటి శ్రీనివాసులు, గంట సుబ్బానాయుడు, కుంకు వెంకటేశ్వర్లు, గొట్టిపాటి మాధవరావు, వర్ధినేని బాలకృష్ణ, గోస్ ప్రసాద్, చప్పిడి శ్రీనివాసులు, దామో మహేష్, అంబటి సురేంద్ర, కాసు చెంచు నాయుడు, అంబటి హరిప్రసాద్ నాయుడు, కొర్రపాటి రామారావు, గొట్టిపాటి శ్రీధర్ ఉమామహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దివిబాబులు నాయుడు, మద్దూరి శ్రీనివాసుల రెడ్డి, తదితరులున్నారు.

రెచ్చిపోతున్న భూ కబ్జాదారులు

- స్పందన సమస్యకు పరిష్కారం కరువు

ఆక్రమణకు గురైన స్థలం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఖాళీ జాగా కనిపిస్తే చాలు మాటేస్తారు.. కన్నేస్తారు.. కాజేస్తారు.. పాగా వేస్తారు.. ఆపై నకిలీ పత్రాలతో నాదంటారు. ఇది ఉదయగిరి మండలంలో జరుగుతున్న తతంగం. మండలంలో భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. సెంటు భూమి ఖాళీగా కనిపిస్తే అది ప్రభుత్వానిదా.. మరి ఇతరులుదా అన్నది వెనుకా ముందు చూడకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎక్కడపడితే అక్కడ ఆక్రమణలకు పాల్పడతున్నారు భూ కబ్జాదారులు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను స్థలాలను మాటేసి కన్నేసి కాజేసి భాగాలు వేసేసుకుంటున్నారు. మండలం మొత్తం ఎటు చూసినా ఇదేతతంగం నడుస్తోందని పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలు పెదవి విరుస్తున్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో ఎన్నో కట్టుదిట్టమైన కఠిన చర్యలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినప్పటికీ ఏమాత్రం భయపడని భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. ముఖ్యముగా ఈ తతంగం మొత్తం దళారుల చేతివాటం అధికారుల నిర్లక్ష్యం 100కు 100శాతం కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు దళారులు చేరి అధికారులతో పరిచయాలు ఏర్పరచుకొని వారి అండదండలతో ఎక్కడ పడితే అక్కడ భూకబ్జాకు పాల్పడుతూ తమ ఇష్టారాజ్యంగా చేస్తున్నారని ఊరూరు కోడై కూస్తోంది. ముఖ్యంగా బండగానిపల్లి పంచాయతీలో పెత్తందారులు చేతుల్లో అమాయక భూములు ఉదయగిరి పట్టణంలోని కావలి రోడ్డు ఎస్‌టి కాలనీ సమీపంలోని మొన్నటికి మొన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఆ స్థలం చుట్టూ గోడలు నిర్మించడం తమ సొంతానిదంటూ చెప్పుకుంటూ స్థలాన్ని ఆక్రమించి తమ సొంతం చేసుకోవడంలో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టరేట్ స్పందనలో ఇచ్చిన సమస్యల పరిష్కారాలు కరువయ్యాయని ఫిర్యాదుదారులు పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి సంఘటనలు మండలంలో ఎక్కడ చూసినా ఇలాగే జరుగుతుందని దళారుల చేతుల్లో అమాయక ప్రజలు బలవుతున్నారని స్థానిక ప్రజలకు గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిజా నిజాలు నెగ్గుతెల్చి పెత్తందారులు దళారుల చేతుల్లో నుంచి మమ్మల్ని కాపాడండి మహాప్రభో అంటూ బాధితులు వేడుకుంటున్నారు.

కనకపట్నంగా 'కావలి' : రామిరెడ్డి

ప్రజాశక్తి-కావలి

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

ముఖ్యమంత్రి జగనన్న పాలనలో కావలి కనకపట్నంగా మారిందని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం 3,4 వార్డులలో రూ.60 లక్షలతో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం పూర్తయిన వెంటనే రెండు నెలల్లోనే ఈ వార్డులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో వార్డుల్లోని నూతన మురుగు కాలువలు, సిసిరోడ్లు నిర్మించుకునే అవకాశం లభించిందన్నారు. గడపగడప ప్రభుత్వంలో ప్రతి కుటుంబం హారతులతో స్వాగతం పలుకుతుందని అది ఎంతో ఆనందాన్నిస్తుందన్నారు. తమ పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎంఎల్ఎ అన్నారు. కావలికి సమీపంలోనే రామాయపట్నం పోర్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని దాంతో కావలిలో మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు. పోర్టుకు సమీపంలో ఉండే పట్టణం కావలి కావడం ఎంతో విశేషమన్నారు. పోర్టు పనులు పూర్తయితే బ్రహ్మంగారు చెప్పినట్టు కావలి దశ తిరుగుతుందని, ఉద్యోగ అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. గత ప్రభుత్వం పోర్టు ఊసే ఎత్తలేదన్నారు. జగనన్న అధికారం రాగానే రామాయపట్నం పోర్ట్, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదట ప్రాధాన్యత ఇచ్చి పనులను వేగవంతం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈగ కిరణ్, పట్టణ అధ్యక్షులు శివ కుమార్ రెడ్డి, కనపర్తి రాజశేఖర్, గంధం ప్రసన్నాంజనేయులు, నారాయణ నెల్లూరు వెంకటేష్ రెడ్డి, తల్లపునేని ప్రభాకర్ నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-జలదంకి

లింగరాజు అగ్రహారం గ్రామానికి చెందిన ఉదయగిరి మాలకొండయ్య పక్షవాతం- బ్రెయిన్ స్ట్రోక్ సమస్యతో వైద్యం పొందుతూ ఇంటి వద్దనే ఉన్నారు. ఆదివారం విషయాన్ని స్థానిక టిడిపి నాయకులైన కొర్రపాటి రామారావు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన కాకర్ల సురేష్ ఉదయగిరి మాలకొండయ్య ఇంటికి వెళ్లి అతనిని పరామర్శించి, ధైర్యం చెప్పి కాకర్ల ట్రస్టు ద్వారా పదివేల రూపాయలు తక్షణ ఆర్థికసాయంగా అందించారు. ఆయనతోపాటు మన్నెం మధురెడ్డి, మాజీ సర్పంచ్ కొర్రపాటి రామారావు, అంబటి హరిప్రసాద్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు 'గడపగడపకు'

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయ పరిధిలో 28, 29 తేదీలలో (సోమ,మంగళ వారాలు) రెండు రోజులపాటు ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రంగ సుబ్బరాయుడు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయ్యవారిపల్లి సచివాలయం పరిధిలోని అయ్యవారిపల్లి, పోలంగారిపల్లి, దేవిశెట్టి పల్లి పంచాయతీలలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, వలంటీర్లు తప్పక హాజరు కావాలన్నారు.

ప్రసన్నాంజనేయులుకు ఘన సన్మానం

ప్రజాశక్తి-కావలి



సంయుక్త సేవా సంస్థ ఉపాధ్యక్షుడు, నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు, మాజీ సీనియర్ కౌన్సిలర్ గంధం.ప్రసన్నాంజనేయులును జిల్లా వైసిపి కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఆదివారం వెంగళరావు నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థసభ్యులు ఘనంగా సన్మానించారు. సంస్థ సభ్యులైన బుర్లా.రఘుకుమార్ రెడ్డి, ఎమ్ అజిత్ బాబు, ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి లు,వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా, దేవరకొండ.విజయ్, బషీర్ అహ్మద్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ రఫీ, అజీద్ అహ్మద్, అబ్దుల్ రెహమాన్, మహబూబ్ బాషా గార్లు,22 వ వార్డు వాలెంటీర్లు ప్రపుల్ల, వెంగళరావు, గాయత్రి, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని గంధం ప్రసన్నాంజనేయులుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంధం ప్రసన్నాంజనేయులు గారిని నెల్లూరు జిల్లా వైసిపి కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందని, గంధం ప్రసన్నాంజనేయులుని కార్యదర్శిగా నియమించిన ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గంధం ప్రసన్నాంజనేయులు కావలి పట్టణంలో రెడ్‌క్రాస్, సంయుక్త సేవా సంస్థల ద్వారా అనేక రకాలైన సేవలను కొనసాగిస్తూ ఉండటం గొప్ప విశేషమని తెలిపారు. కరోనా సమయంలో గంధం ప్రసన్నాంజనేయులు చేసిన సేవలు అమోఘమని తెలిపారు. గంధం ప్రసన్నాంజనేయులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతపదవులు అలంకరించాలని కోరారు. గంధం. ప్రసన్నాంజనేయులు తన రక్తంతో ఎంతో మందికి ప్రాణాలు కాపాడిన వ్యక్తి కావడం తమకెంతోసంతోషంగా ఉందని తెలిపారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పవన్ కళ్యాణ్ యువత జిల్లా అధ్యక్షులు, కోవురు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి గుడి హరికుమార్ రెడ్డి ఆదివారం మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమ్మ హెచరీ అధినేత శంకర్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 200 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హరిరెడ్డి మాట్లాడుతూ కొంతమంది రాజకీయ నాయకులు స్వలాభం కోసం పనిగట్టుకుని మరీ పవన్ కళ్యాణ్ గురించి ఫాన్స్ గురించి చెడ్డగా ప్రచారం చేస్తున్నారని, వారికి ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాధానం చెబుతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో అభిమానులందరూ జనసేన కార్యకర్తగా మారి పవన్‌కళ్యాణ్ అసాయ సాధనకై ఒకే తాటిపై నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, పవన్, ఆల్తాఫ్, మోహన్ స్వరూప్, మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు పొంగళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఖాదర్‌పూర్ గ్రామంలో గ్రామ దేవతలైన పోలేరమ్మ, అంకాలమ్మకు ఆదివారం ఘనంగా పొంగళ్లు నిర్వహించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో గ్రామస్తులు ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం అర్పించారు. పాడిపంటలు, పశుసంపద కలకాలం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో గ్రామం కళకళలాడి సకాలంలో వర్షాలు కురిసి మంచి దిగుబడులు రావాలని పూజించారు.